ఆటో సెటిల్‌మెంట్
5 లక్షలకు పెంపు
లిమిట్ పెంచిన ఈపీఎఫ్‌వో
ఖాతాదారులకు శుభవార్త
› 7




మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 25.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 15 ‖ సంచిక (Issue): 20 ‖ వెల (Price) రూ.6.50 | అమావాస్య

బుధవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-54. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం తిథి: అమావాస్య సాయంత్రం 4-02 వరకు. నక్షత్రం: మృగశిర ఉదయం 10-40 వరకు, తదుపరి ఆరుద్ర. వర్జ్యం: సాయంత్రం 6-23 నుంచి రాత్రి 7-51 వరకు. రాహుకాలం: పగలు 12-18 నుంచి పగలు 1-57 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-52 నుంచి పగలు 12-45 వరకు. అమృతకాలం: రాత్రి 11-33 నుంచి రాత్రి 1-02 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

# పింఛను వాటాలో వంచన!

## 2.2 లక్షల మంది ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కారు టోకరా




- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సొమ్ము సొంత ఖర్చులకు మళ్లింపు?
- 13 నెలలుగా ఉద్యోగుల వాటా, తన వాటా జమ చేయని ప్రభుత్వం
- ఇప్పటికే 2,600 కోట్లపైగా నష్టపోయిన రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు
- నెలకు రూ.200 కోట్లు చెల్లించకుండా రేవంత్ సర్కారు తాత్సారం
- భవిష్యత్తులో పెన్షన్ మొత్తం తగ్గే ప్రమాదం.. ఉద్యోగుల్లో ఆందోళన
- సీపీఎస్ రద్దు హామీని అటకెక్కించి.. 'భవిష్య నిధి'తో బంతాట!
- డీఏ ఎరియర్స్ సైతం వాయిదా పద్ధతిలో జమ చేస్తున్న ప్రభుత్వం

హామీ ఇచ్చి అమలు చేయకపోవడం కాంగ్రెస్ నైజమన్నది లోకవిదితం.. కానీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం హామీ ఇచ్చి అమలు చేయకపోవడమే కాదు, వారిని నిట్టనిలువునా ముంచుతున్నది. భవిష్యత్తు మీద ఆశతో ఉద్యోగులు జమచేసుకుంటున్న సీపీఎస్ సొమ్మును సైతం దిగమింగుతున్నది. ప్రతి నెలా రూ.200 కోట్లను సొంత అవసరాలకు వాడుకుంటూ ఉద్యోగుల భవిష్యనిధితో బంతాట ఆడుతున్నది. 13 నెలలుగా సీపీఎస్ కాంట్రిబ్యూషన్ సర్కారు చెల్లించకపోగా.. తమ కష్టార్జితాన్నీ వాడుకోవడం ఏమిటని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ): 'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను రద్దుచేస్తాం. పాత పెన్షన్ స్కీం(ఓపీఎస్)ను అమలు చేస్తాం' ఇది అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని అమలు చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.2 లక్షల మంది ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. అక్కడితో ఆగలేదు. అంతకుమించిన అన్యాయాన్ని చేస్తూ వారి భవిష్యత్తును కూడా దెబ్బతీస్తున్నది. ఉద్యోగుల ప్రాథమిక హక్కు అయిన సీపీఎస్ సొమ్మును వారి ప్రాన్ అకౌంట్లో జమ చేయడంలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటాను జమచేయడం పక్కనపెడితే.. ఉద్యోగి నెలవారీ జీతం నుంచి రికవరీ చేసిన వాటాను కూడా జమచేయడంలేదు. ఇదేదో ఒక నెల, రెండు నెలలు కాదు, ఏకంగా 13 నెలల నుంచి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే ఉన్నది. 2024 జనవరి నుంచి 2024 నవంబర్ వరకు 11 నెలలు, 2025 ఏప్రిల్, మే రెండు నెలలు కలిపి మొత్తంగా 13 నెలల వాటాను సర్కారు చెల్లించలేదు. దీంతో సీపీఎస్ ఉద్యోగులు › 10వ పేజీలో

- లోటు వర్షం..'లోటా' సేద్యం!



నైరుతి ముఖం చాటేయడంతో పంటకాలం ప్రారంభమైనా వర్షాల్లేవు. దీంతో మొలకలను కాపాడుకునేందుకు రైతులు యాతన పడుతున్నారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల జంగంపల్లిలో చెంబులు, లోటాలతో నీళ్లు పోస్తూ మక్కజొన్న మొక్కలను కాపాడుకుంటున్న రైతులు

# ఉత్తరానికి ఉత్తచెయ్యి!

## ట్రిపుల్ ఆర్-నార్త్‌కు నిధులు నిల్!

- పరిహారానికి పైసా విడుదల చేయని సర్కారు
- అనుమతులు ఇవ్వకుండా కేంద్రం సాగతీత
- ఆర్బిట్రేషన్ చుట్టూ బాధిత రైతుల చక్కర్లు
- తాజాగా దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు గ్రీన్‌సిగ్నల్
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో గందరగోళం



హైదరాబాద్, జూన్ 24(నమస్తే తెలంగాణ): రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ఉత్తర భాగం రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించలేదు.. దక్షిణ భాగానికి అలైన్‌మెంటు ఖరారైంది. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం ఉత్తరభాగం రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వకుండా టెండర్ల ప్రక్రియను ఆరు నెలలుగా సాగదీస్తూ వస్తున్నది. బాధిత రైతులు నష్టపరిహారం కోసం ఆర్బిట్రేషన్ చుట్టూ తిరుగుతూనే › 10వ పేజీలో



## స్థానిక ఎన్నికలపై నేడు తీర్పు

### ఏడాదిన్నరగా కాలయాపనపై పిటిషన్లు

### హైకోర్టులో ఇప్పటికే ముగిసిన వాదనలు

హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థలకు గత ఏడాదిన్నర కాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ దాఖలైన ఆరు పిటిషన్లపై హైకోర్టు బుధవారం తీర్పు చెప్పనున్నది. నల్లగొండ జిల్లా మల్లెపల్లి సర్పంచ్ పార్వతి, కుర్మపల్లి సర్పంచ్ శ్రీనివాస్, జనగామ జిల్లా కాంచనపల్లి సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వేద సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల సర్పంచ్ వేణుగోపాల్, నిజాయతీగూడెం సర్పంచ్ మురళీధర్ వేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. వీటిపై న్యాయమూర్తి జస్టిస్ టీ మాధవీదేవి బుధవారం ఉదయం తీర్పు చెప్పనున్నారు. స్థానిక సంస్థలకు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఉండాలని, పాలకవర్గాల కాలపరిమితి పూర్తికాగానే ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమని పిటిషనర్లు వాదించారు. రాజ్యాంగంలోని 243ఈ, 243కే అధికరణాలను, తెలంగాణ గ్రామ పంచాయతీరాజ్ చట్టం- 2018 నిబంధనలను ప్రభుత్వం ఉల్లంఘించిందని హైకోర్టు దృష్టికి తెచ్చారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు మరో 30 రోజుల గడువు కావాలని ప్రభుత్వం › 2వ పేజీలో

# 'స్థానిక' భయం.. సీఎం దూరం!



- ఎన్నికల బాధ్యత నుంచి తప్పుకున్న రేవంత్
- ప్రజల్లో వ్యతిరేకత తప్పదని తెలివిగా వెనక్కి?
- జిల్లాల ఇన్‌చార్జి మంత్రులపైనే అభ్యర్థుల భారం
- స్థానిక ఎన్నికల్లో గెలుపు కష్టమేనన్న సంకేతాలు
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ) : ఉత్తర తెలంగాణ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో సీఎం రేవంత్‌రెడ్డికి తత్వం బోధ పడిందా? 18 నెలల పాలనలో ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత ఉన్నదని తెలిసే ముఖ్యమంత్రి తెలివిగా వ్యవహరించారా? అందుకే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించే బాధ్యతల నుంచి తప్పుకొన్నారా? నిధులు, బాధ్యతలన్నీ జిల్లాల ఇన్‌చార్జి మంత్రుల మీదకే తోసేశారా? అంటే కాంగ్రెస్ శ్రేణులు 'అవును' అనే అంటున్నాయి! పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని వేలెత్తి చూపుతున్నాయి.

### వ్యూహాత్మకంగా తప్పుకొన్నారనే చర్చ

18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, ఆరు గ్యారెంటీలు అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను, పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యతల నుంచి వ్యూహాత్మకంగా తప్పుకున్నారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రభుత్వం నిధులు ఇవ్వడం › 3వ పేజీలో

## ఉద్యోగ నోటిఫికేషన్లు వద్దని ధర్నాలు చేస్తున్నరు!

ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలిచ్చినం
బనకచర్లపై అసెంబ్లీలో చర్చ పెడదాం
రైతుభరోసా విజయోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ › 3

## అవినీతి కూపంలో కన్నడ కాంగ్రెస్

సర్కారుపై సొంత పార్టీ నేతల ఫైర్
5 గ్యారెంటీలకు పైసల్లేవని ఆందోళన
అంతర్గత కుమ్ములాటలతో 'హస్త'వ్యస్తం › 8

ఇప్పటికి రాలిన మట్టిపూలు 512

## మరో రైతు ఆత్మహత్య


దిగుబడులు రాక..
అప్పులు తీర్చలేక బలవన్మరణం
సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్‌లో విషాదం › 5




ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్దిసేపటికే ఇరుదేశాలు పరస్పరం దాడులకు దిగాయి. సీజ్‌ఫైర్ తర్వాత కూడా 20 క్షిపణులతో ఇరాన్ తమపై దాడి చేసిందని ఇజ్రాయెల్ పేర్కొన్నది. ఇజ్రాయెల్ కూడా ఇరాన్ చమురుకేంద్రాలే లక్ష్యంగా క్షిపణి దాడులకు దిగింది. దాడి అనంతరం మంగళవారం సాయంత్రం టెహ్రాన్‌లోని ఓ ఆయిల్ డిపో నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. అయితే ఉల్లంఘన జరిగినప్పటికీ కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలని అగ్రరాజ్యాధినేత ఇరుదేశాలను హెచ్చరించారు.

# డబ్బులు లేవంటూనే దుబారా

- భారత్ సమ్మిట్‌కు 30 కోట్లు ఖర్చు
- రేవంత్ నిర్ణయాలు వివాదాస్పదం
- అడ్డగోలుగా ప్రజాధనం వెచ్చింపు
- ఆర్టీఐ పిటిషన్‌లో అస్పష్ట జవాబు
- ఖర్చుల వివరాల్లేవన్న టీజీటీపీసీ
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు 700 కోట్ల ఊతమిచ్చిన ఈ-కార్ రేస్ మాత్రం బంద్
- పైగా మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు
- రేవంత్‌రెడ్డి తీరుపై ప్రజల్లో అసంతృప్తి




హైదరాబాద్, జూన్ 24 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్థిక నిర్ణయాలు, పారదర్శకత లేని విధానాలపై తీవ్ర విమర్శలొస్తున్నాయి. ఒకవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమాలను నిలిపివేస్తూ, విపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ.. మరోవైపు రాహుల్‌గాంధీ కోసం భారత్ సమ్మిట్‌కు భారీగా ప్రజాధనం ఖర్చు చేయడం వివాదాస్పదమవుతున్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు, › 3వ పేజీలో



కాంగ్రెస్ నాయకులు తన భూమిని ఆక్రమించారని ఆందోళన వ్యక్తంచేస్తూ మంగళవారం తెలంగాణ భవన్‌కు వచ్చి మాజీమంత్రి జగదీశ్‌రెడ్డితో గోడు వెళ్లబోసుకుంటున్న సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాములకు చెందిన వృద్ధరైతు నాయిని హనుమంతు

# బనకచర్లపై బాబుతో చర్చలేంది?

గోదావరి జలాలను కొల్లగొట్టే కుట్రలను అడ్డుకోవాలి

- బాబు మాయలోపడి తెలంగాణను ముంచొద్దు
- కొత్త ట్రిబ్యునల్ రాకముందే నీటిహక్కు కోసం దొడ్డిదారిన ఏపీ ముఖ్యమంత్రి ఎత్తుగడలు
- గోదావరి-కావేరి లింక్‌ను తెరపైకి తెచ్చే కుట్ర
- పార్టీలకతీతంగా ఏకమై దాన్ని ఎదుర్కోవాలి
- మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్ జూన్ 24 (నమస్తే తెలంగాణ): మోదీ అండతో బనకచర్లను నిర్మించి గోదావరిని చెరబట్టి తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కుట్రలు చేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలెందుకు? అని సీఎం రేవంత్‌రెడ్డిని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. నిజంగా రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రయోజనాలపై చిత్తశుద్ధి ఉంటే అపెక్స్ కౌన్సిల్‌కు వెళ్లాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు › 2వ పేజీలో

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 74 | 103 | 181 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 125 | 206 |

Conditions Apply
Issued in the interest of consumers



# పాతవి పట్టవు.. కొత్తవి కట్టరు!

| రాష్ట్రం ఏర్పాటుకు ముందు, తర్వాత భవనాల నిర్మాణం (వైశాల్యం.. లక్షల చదరపు అడుగుల్లో) | తెలంగాణకు ముందు | రాష్ట్రంఏర్పాటు తర్వాత |
|---|---|---|
| కార్యాలయ భవనాలు | 11.73 | 90.55 |
| నివాస భవనాలు | 18.70 | 60.90 |
| దవాఖనలు | 20.00 | 50.00 |
| మొత్తం | 50.43 | 201.45 |

- ప్రభుత్వ భవనాల నిర్మాణంపై చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు
- గత సర్కారు చేపట్టిన భవనాలు పూర్తిచేసేందుకే ఆపసోపాలు
- బీఆర్‌ఎస్ హయాంలో 2 కోట్ల చదరపు అడుగుల నిర్మాణాలు
- సచివాలయం, కలెక్టరేట్లు సహా అనేక నూతన భవనాలు › 2
- తెలంగాణ ఏర్పడేనాటికి ఉన్నవి 50 లక్షల చదరపు అడుగులే